క్లుప్తంగా

నేటి నుంచి విద్యార్థులకు శిక్షణ తరగతులు

సామర్లకోట: స్థానిక స్థానిక గ్రంథాలయంలో సోమవారం నుంచి జూన్ ఆరవ తేదీ వరకు విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తామని గ్రంథాలయాధికారిణి బి.రత్నమణి తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ శాఖ ఆదేశాల మేరకు ప్రతి రోజు ఉదయం 8 నుంచి 11 గంటల వరకు కథలు చెప్పడం, కథలు చదవడం, చిత్రలేఖనం, పేపర్ క్రాఫ్ట్, సంగీతం తదితర అంశాలపై శిక్షణనిస్తామని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు.

వేసవి క్రీడాశిక్షణ శిబిరం ప్రారంభం

పిఠాపురం: స్థానిక ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం ఆర్చరీ, తైక్వాండో, బాక్సింగ్‌లో వేసవి శిక్షణా శిబిరాన్ని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా గతేడాది నుంచి సాధించిన పతకాలను క్రీడాకారులకు అందజేశారు. కోచ్ పి.లక్ష్మణరావు మాట్లాడుతూ వేసవి శిక్షణా శిబిరాన్ని ఆదివారం నుంచి మే 31 వరకు ప్రతిరోజు ఉదయం 6 నుంచి 8 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ మాజీ ఉపాధ్యక్షుడు కే పద్మనాభం, కౌన్సిలర్ రాయుడు శ్రీనివాసరావు అసోసియేషన్ సభ్యులు సోము గోవిందరాజు, కే చిన్నబ్బాయి. పి వేణు. జి శివప్రసాద్. బి వంశీ, పీఈటీలు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు రేపు అంతరాయం

కొత్తపల్లి: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో వార్షిక మరమ్మతుల నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాలకు మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పాడుతుందని ఏపీఈపీడీసీఎల్ పెద్దాపురం డివిజన్ ఈఈ ఏవీఎస్ఎస్ ప్రభాకరావు ఆదివారం తెలిపారు. కొండెవరం, కొత్త ఇసుకపల్లి, పాత ఇసుకపల్లి, శౌంఠివారిపాకలు, కామన్నగారిపాకలు, జొన్నలగరువు, పెంకేవారిపాలెం, తోటూరులో ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వివరించారు.

కోడి పందేలు ఆడుతున్న ఆరుగురి అరెస్టు

పిఠాపురం: గొల్లప్రోలు మండలం కొడవలిలో ఆదివారం కోడి పందేల శిబిరంపై దాడి చేసి ఆరుగురిని అరెస్టు చేసినట్లు గొల్లప్రోలు పోలీసులు తెలిపారు. కొడవలిలో కోడి పందేలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో అక్కడికి వెళ్లి దాడి చేయగా పందేలు ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్టు పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.4,300, రెండు కోళ్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గొల్లప్రోలు ఎస్సై ఎస్ రామకృష్ణ తెలిపారు. అమ్మవారి జాతర్ల పేరుతో జూదం, కోడి పందేలు నిర్వహించినా, ఆడించినా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

కొత్తపల్లి మండల అధికారులు

తహసీల్దార్	91542 47464
ఎంపీడీఓ	94401 13090
ఇంజినీర్	99890 78030
ఎలక్ట్రికల్ ఏఈ	94408 12642
హౌసింగ్ ఏఈ	70939 30455
ఈఓపీఆర్డీ	99489 27333
ఉపాధి హామీ పథకం ఏపీఓ	83744 46378
డ్వాక్రా ఏపీఎం	89788 81622
ఎస్సై	94409 00752
సీఐ పిఠాపురం	94407 96523
వ్యవసాయ శాఖ ఏఓ	83310 56594
కొత్తపల్లి పీహెచ్‌సీ డాక్టర్	99890 69546
నాగులపల్లి పీహెచ్‌సీ డాక్టర్	98497 28671
కొమరగిరి పీహెచ్‌సీ డాక్టర్	92466 90633
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	89858 28380
ఎంఈఓ	92467 34465
ఐసీడీఎస్ సీడీపీఓ	94408 14692
ఇరిగేషన్ జేఈ	83310 75078

కొత్తపల్లి మండల గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులు

కొత్తపల్లి	
గ్రామ సచివాలయం	ఫోన్ నెంబర్
ఉప్పాడ- 1	9951422177
ఉప్పాడ-2	6304179606
ఉప్పాడ-3	6976476445
ఉప్పాడ-4	9494464562
కొత్తపల్లి	9949470886
కొమరగిరి-1,2	9492143912

సామర్లకోట అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపాలిటీ	
మున్సిపల్ కమిషనర్	98499 05808
మున్సిపల్ మేనేజర్	98499 07118
మున్సిపల్ డీఈ	96769 68282
మున్సిపల్ ఏఈ	98499 07122
మున్సిపల్ ఆర్వో	98499 07120
మున్సిపల్ ఆర్ఐ	90146 00920
మున్సిపల్ టీపీఓ	98499 07123
శానిటరీ ఇన్‌స్పెక్టర్	77024 48282
అకౌంట్స్ ఆఫీసర్	98499 02447
ప్రభుత్వాస్పత్రి	
సూపరింటెండెంట్	80082 88125
పశు సంవర్ధక శాఖ ఏడీ	94418 60299
తహసీల్దార్	98499 03876
ఎంఈఓ-1	85558 71069
ఎంఈఓ-2	94410 73418
ట్రాన్స్‌కో ఏడీఈ	94408 12600
ట్రాన్స్‌కో ఏఈ	94408 12634
ట్రాన్స్‌కో ఏఈ రూరల్	94408 12686

తీవ్రమవుతున్న వేసవి తాపం

- రోజురోజుకూ పెరుగుతున్న ఎండలు
- చెరకు రసం, కొబ్బరి బొండాలకు గిరాకీ
- ఎక్కడికక్కడ దుకాణాలు ఏర్పాటు



కొబ్బరి బొండాం చెక్కుతున్న మహిళ



చెరకు రసం తీస్తున్న వ్యాపారి

సామర్లకోట: వేసవికాలంలో ఏప్రిల్ ప్రారంభం నుంచి రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరగడంతో ప్రజలు విలవిల్లాడుతున్నారు. వారం రోజులుగా 40 డిగ్రీల నుంచి 44 డిగ్రీల వరకూ పగటి ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో నియోజకవర్గంలోని ప్రయాణికులు, వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కూలీలు, చిరు వ్యాపారులు ఉష్ణతాపానికి అవస్థలు పడుతున్నారు. అధిక సమయం ఎండలో ఉంటే శరీరంలోని నీరు, కొన్ని సూక్ష్మ పోషకాలు చెమట రూపంలో బయటకుపోతుంది. దీంతో నీరసం వచ్చే అవకాశంతోపాటు వడ దెబ్బకు గురయ్యే ప్రమాదముంటుందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. వేసవి కాలంలో ఎక్కువగా నీటిని తాగాలని వారు సూచిస్తున్నారు. మజ్జిగ, చెరకు రసం, కొబ్బరి నీరు, తాటి ముంజులు, సబ్జా గింజలతో కూడిన నిమ్మ రసం మేలు చేస్తాయని డాక్టర్లు చెబుతున్నారు.

చెరకు రసానికి భలే గిరాకీ

వేసవికాలం రావడంతోనే చెరకు రసం విక్రయించే దుకాణాల సంఖ్య పెరిగిపోతుంది. చెరకు రసం తాగడంతో రోగ నిరోధకశక్తి పెరగడంతో పాటు తక్షణమే శక్తి లభిస్తుంది. జీర్ణప్రక్రియకు మేలు చేయడంతో పాటు చర్మాన్ని, మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుతుందని డాక్టర్లు చెబుతున్నారు. దీంతో చెరకు రసం తాగేవారి సంఖ్య పెరిగింది. 365 రోజులూ చెరకు రసం విక్రయించే దుకాణాలు, వ్యాపారుల సంఖ్య భారీగా పెరిగింది. చెరకు రసం ఎక్కువగా వచ్చే ముదురు చెరకు లభించడం లేదని వ్యాపారులు అంటున్నారు. లేత చెరకు రసం తాగితే అనారోగ్యం పెరుగుతుందనే విమర్శలు ఉన్నాయి.

మూతపడిన మూడు చెరకు ఫ్యాక్టరీలు

ఉమ్మడి జిల్లాలో చెల్లూరు సర్వారాయ సుగర్, పిఠాపురంలో కిర్లంపూడి సుగర్స్, సామర్లకోటలో నవ భారత్ వెంచర్స్ వంటి సుగర్ ఫ్యాక్టరీలు ఉండటంతో ఎక్కడ చూచినా చెరకు తోటలు ఉండేవి. ఆ మూడు ఫ్యాక్టరీలు మూతపడటంతో చెరకు పండించే రైతుల సంఖ్య తగ్గిపోయింది. కేవలం బెల్లం తయారీకి మాత్రమే అక్కడక్కడా చెరకు తోటలు వేస్తున్నారు. బెల్లం కోసం వేసిన చెరకు తోటల రైతుల నుంచి చెరకును కొనుగోలు చేసి చెరకు రసం తీసి విక్రయిస్తున్నారు. పెద్దాపురం, కిర్లంపూడి, ఏలేశ్వరం మండలాల్లో మాత్రమే చెరకు తోటలు ఉన్నాయి. దాంతో చెరకు రసం వ్యాపారులు ఆయా రైతుల నుంచి చెరకును కొనుగోలు చేస్తున్నారు.

కొబ్బరి బొండం.. అమృత భాండం

కొబ్బరి నీళ్లు అమృతంతో సమానం. ప్రతి రోజు కొబ్బరి నీళ్లు తాగడం వలన శరీరానికి పోషకాలు అంది ఆరోగ్యానికి ఎంతో తోడ్పడుతుంది. వేసవి కాలంలో ప్రయాణికులు తప్పని సరిగా కొబ్బరి నీరు తాగాలని డాక్టర్లు సూచిస్తున్నారు. దాంతో ఎక్కడ చూచినా కొబ్బరి బొండాలు విక్రయించే వారి సంఖ్య పెరిగింది. మహిళలు కూడా తమ కుటుంబాన్ని పోషించుకోవడానికి కొబ్బరి బొండాలను విక్రయిస్తున్నారు. దాంతో కొబ్బరి బొండాలకు డిమాండ్ పెరిగింది. ప్రస్తుతం కొబ్బరి బొండాం ధర రూ.30 చేరింది.

మూడేళ్లుగా చెరకు రసం వ్యాపారం



ప్రజల నుంచి వస్తున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని పెద్దాపురం రోడ్డులో మూడేళ్ల క్రితం రూ.1.60 వేలతో యంత్రం కొనుగోలు చేసి చెరకు రసం తీస్తున్నాను. పెద్దాపురం మండలం దివిలి నుంచి 20 చెరకు ముక్కలు ఉన్న కట్ట రూ.160కి కొనుగోలు చేస్తున్నాను. చెరకు ముక్కలు ఫ్రిజ్‌లో ఉంచడం వలన ఐస్‌తో పని లేదు.

– **పుట్టా సూరిబాబు**, చెరకు రసం వ్యాపారి, సామర్లకోట

నీళ్ల బొండాలు లభించడం లేదు



కాకినాడ రోడ్డులో రైల్వే గేటు వద్ద 8 ఏళ్లుగా కొబ్బరి బొండాలు విక్రయిస్తూ జీవనం గడుపుతున్నాను. బొండాం రూ.18 కొనుగోలు చేసి రూ.20కి విక్రయిస్తున్నాను. నీళ్ల బొండాలు లభించడం కష్టంగా ఉంది. వేసవి దృష్ట్యా కొబ్బరి బొండాలు విక్రయించే వారి సంఖ్య పెరిగింది.

– **మేకా దుర్గాదేవి**, కొబ్బరి బొండాల వ్యాపారి, సామర్లకోట

పండ్ల రసాలు, నీరు ఎక్కువగా తీసుకోవాలి



వేసవి కాలంలో శరీరంలోని నీరు ఎక్కువగా బయటకు పోతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని పండ్ల రసాలు తీసుకోవాలి. కొబ్బరి నీళ్లు, మజ్జిగ, చెరకు రసం మరింత శ్రేష్ఠం. పిల్లలు, వృద్ధులు ఎండలో ఎక్కువగా తిరగకూడదు. తప్పని సరి పరిస్థితిలో బయటకు వెళ్లవలసి వచ్చినప్పుడు తలకు, చెవ్వులకు కాటన్ గుడ్డ కప్పుకోవాలి.

– **డాక్టరు అమల**, సీహెచ్‌సీ, సామర్లకోట

ఎన్‌సీసీ క్యాడెట్ల రక్తదానం



రక్తదానం చేస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్లు

పెద్దాపురం: ఎన్‌సీసీ శిక్షణలో క్రమశిక్షణతో పాటు సేవాభావాన్ని అలవర్చుకుని, బాధ్యతగల పౌరులుగా మెలగాలని 18వ ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్, క్యాంప్ కమాండెంట్ మేజర్ కె.మహ్మద్ అన్నారు. ఎన్‌సీసీ శిక్షణ శిబిరంలో భాగంగా ఆదివారం ఎన్‌సీసీ క్యాడెట్లు, పీఐ, స్టాఫ్, అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్స్ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహ్మద్ ఆఫీజ్ మాట్లాడుతూ క్రమశిక్షణ, ఐక్యమత్యమే కాకుండా సమాజసేవను కూడా బాధ్యతగా స్వీకరించాలన్నారు. ప్రతి విద్యార్థి రక్తదానంతో ప్రాణదాతలు కావొచ్చన్నారు. 18వ బెటాలియన్ కాకినాడ ఆధ్వర్యంలో ఈ నెల 30 వరకు శిక్షణా శిబిరం నిర్వహిస్తామన్నారు. ఎన్‌సీసీతో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు దేశభక్తితో పాటు సమాజంలోని సమస్యలపై అవగాహన పెరుగుతుందన్నారు. ప్రతి శిక్షణాంశాన్ని ఏకాగ్రతతో నేర్చుకోవాలన్నారు. ఈ శిబిరంలో ఫైరింగ్, వెపన్ ట్రెనింగ్, బాటిల్ ఫీల్డ్ అండ్ ఫీల్డ్ క్రాఫ్ట్, టెన్త్ పిచ్చింగ్, హెల్త్ అండ్ హైజీనో తదితర అంశాలపై శిక్షణనిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సుబేదార్ మేజర్ ఆఫీసర్ హేమంత్‌కుమార్, లెఫ్టినెంట్ సత్యనారాయణ, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

మరిడమ్మ ఆలయంలో అన్నదానం

పెద్దాపురం: కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా పేరొందిన పెద్దాపురం మరిడమ్మ ఆలయంలో ప్రతివారం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి ఈ ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈఓ విజయలక్ష్మి మాట్లాడుతూ దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు.

పలువురికి దొరబాబు పరామర్శ



రెడ్డి శ్రీనివాసును పరామర్శిస్తున్న దవులూరి దొరబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు

సామర్లకోట: కాకినాడలో వివిధ ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ దవులూరి దొరబాబు ఆదివారం పరామర్శించారు. 4వ వార్డు కౌన్సిలర్ పిట్టా సత్యనారాయణ అన్న కుమారుడు పిట్టా రాజేష్ గడ్డి మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. రాజేష్‌ను దొరబాబు పరామర్శించారు. కౌన్సిలర్ పిట్టా సత్యనారాయణను వివరాలు అడిగి తెలుసుకున్నారు.వడదెబ్బకు గురై ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఒకటో వార్డు కౌన్సిలర్ రెడ్డి లోవకుమారి భర్త రెడ్డి శ్రీనివాసును పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్‌మోజెస్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అయ్యారక సంఘ అధ్యక్షుడు ఆవాల లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు మర్రి శేషారావు, జట్ల మోహన్, నేతల హరిబాబు, పాగా సురేష్‌కుమార్, పార్టీ నాయకులు రెడ్నం దొరబాబు, చిట్టుమాని శ్రీనివాసు, కానేటి బుల్లిఅప్పారావు, ఇరుసుమళ్ల సాయి పాల్గొన్నారు.

సివిల్స్ ర్యాంకర్‌కు సత్కారం



స్నేహిత్‌ను అభినందిస్తున్న వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు

పిఠాపురం: వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆదివారం ఆలిండియా స్టేట్ 94 సివిల్స్ ర్యాంకు సాధించిన చక్కా స్నేహిత్‌ను ఆలయం తరుపున ఘనంగా సత్కరించారు. సివిల్స్‌లో మంచి ర్యాంకు సాధించి పిఠాపురం పట్టణానికి ఎనలేని కీర్తిని సాధించారని స్నేహిత్‌ను వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ దంగేటి సత్యనారాయణ మూర్తి, కంచర్ల నగేష్ గుప్తా, బాదం రాజా, పైడా శ్రీనివాసరావు గారు వెలగా వెంకటనగేష్, కేదారశెట్టి విశ్వేశ్వరరావు, రేపాక రామచంద్రరావు, రమేష్, బాదం ఈశ్వర బాబు, చెక్క వీరబాబు, సమయ మంతులు శివ పాల్గొన్నారు.

ఉగ్రదాడికి నిరసనగా కాగడాల ప్రదర్శన



ఉగ్రవాదాన్ని నిరసిస్తూ కాగడాల ప్రదర్శన

సామర్లకోట: జమ్ము-కశ్మీర్‌లో పహల్గామ్ సమీపంలోని బైసరన్ పచ్చిక మైదానంలో ఉగ్రవాదులు పర్యాటకులపై జరిపిన కాల్పులకు నిరసనగా ఆదివారం రాత్రి సామర్లకోటలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్తు ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ నుంచి నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక గడియార స్తంభం వద్ద మానవహారంగా ఏర్పడి నిరసన ప్రదర్శన నిర్వహించారు. గడియారం సెంటర్‌లో సుమారు 20 నిమిషాల పాటు నిరసన తెలియజేయడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దేశ ప్రజలంతా ఉగ్రవాదంపై తిరుగుబాటు చేయాలని విశ్వహిందూ పరిషత్తు జిల్లా నాయకులు బిక్కిన రాజు, ఏలేటి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెఉదిన నాయకులు పాల్గొని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

పచ్చని తోరణం.. ప్రయాణికులకు ఆహ్లాదం



సామర్లకోట-కాకినాడ రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పచ్చని చెట్లు

సామర్లకోట: వేసవికాలంలో మండే ఎండలో ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేయాలంటే హడలిపోతున్నారు. ఉదయం 8 గంటలకే ప్రారంభమవుతున్న సూర్య ప్రతాపం సాయంత్రం 5 గంటల వరకు తగ్గడం లేదు. దాంతో సామర్లకోట నుంచి 15 కిలోమీటర్లు దూరంలో ఉన్న కాకినాడకు కూడా ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేయలేని పరిస్థితి. కాకినాడ రోడ్డులో ఐదు తూముల నుంచి అచ్చంపేట ఫ్లైఓవర్ బ్రిడ్జి వరకు రోడ్డుకు ఇరువైపులా చెట్లు పచ్చని తోరణంగా పెరిగి నీడనిస్తూ ప్రయాణికులకు ఆహ్లాదాన్ని పంచుతూ వారు సేద తీరడానికి అవకాశం ఏర్పడింది. మండే ఎండలో చెట్ల నీడ కనిపిస్తే చాలని ద్విచక్ర వాహన చోదకులు అనుకుంటారు. ఎండలో ప్రయాణం చేసి చెట్ల నీడకు వచ్చిన వెంటనే వాహనచోదకులు ఆగి కొంత సమయం ఊపిరి పీల్చుకుంటారు. కాకినాడ, పెద్దాపురం, రాజమహేంద్రవరం రోడ్లకు ఇరువైపులా వృక్షాలు ఉండటంతో ద్విచక్ర వాహన చోదకులు ఎంత దూరం ప్రయాణం చేసినా అలసట ఉండేది కాదు. ఆ రోడ్లలో విస్తరణ పనుల నిమిత్తం వృక్షాలను నరికి వేయడంతో నేరుగా ఎండ వాహన చోదకులపై పడుతోంది. రోడ్లపై నుంచి వచ్చే వేడి, ఎండ వేడి కారణంగా ప్రయాణం నరక యాతనగా మారిందని ద్విచక్ర వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మందకొడిగా ధాన్యం కొనుగోళ్లు



సామర్లకోట మాండవ్య నారాయణస్వామి ఆలయం వద్ద ధాన్యం రాశులు

సామర్లకోట: ధాన్యం కొనుగోలు మందకొడిగా సాగడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలో సుమారు 90 శాతం ధాన్యం కోతలు పూర్తయినా కొనుగోలు చేసే నాథుడు కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు నెల రోజుల క్రితమే పీబీ దేవం, జి. మేడపాడు, వేట్లపాలెంలో ధాన్యం కోతలు ప్రారంభమయ్యాయి. వీకే రాయపురంలో వరి నాట్లు ఆలస్యం కావడంతో కోతలు ప్రారంభం కాలేదు. మిగిలిన 17 గ్రామాల్లో ధాన్యం కోతలు దాదాపు పూర్తయ్యాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జి. మేడపాడులో ఇటీవల జాయింట్ కలెక్టరు ఆర్భాటంగా ప్రారంభించారు. జిల్లా పరిధిలోని రైసు మిల్లుల యజమానులు బ్యాంకు గ్యారెంటీని ప్రభుత్వానికి ఇచ్చారు. ప్రతి రోజు ఎంత పెద్ద రైసు మిల్లు అయినా వెయ్యి క్వింటాళ్ల ధాన్యం మాత్రమే కొనుగోలు చేయాలని ప్రభుత్వం టార్గెట్ నిర్దేశించింది. దీంతో రైతులు మిల్లుకు ధాన్యం పంపించే సమయానికే టార్గెట్ పూర్తయిందని మిల్లర్లు చెబుతున్నారని రైతులు వల్లూరి వెంకటరమణ, శెట్టిబత్తుల సూరిబాబులు అన్నారు. రైతు సేవా కేంద్రం నుంచి ధాన్యం కొనుగోలు చేసే అవకాశం లేకపోవడంతో తమ వద్ద ఉన్న ధాన్యాన్ని తక్కువ ధరకు దళారులకు విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టార్గెట్ తక్కువగా ఉంటే రైతులకు 48 గంటల్లోనే సొమ్ము చెల్లించామని చెప్పుకునే ప్రయత్నంలో భాగమని రైతులు విమర్శిస్తున్నారు. రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేస్తామని అధికారుల ప్రకటనలు కాగితాలకే పరిమితమవుతున్నాయని మలకల సూరిబాబు, మలకల వరాలబాబు, మోరంపూడి రమేష్ ఆరోపిస్తున్నారు. రైతు ఏ సమయంలో ధాన్యం తీసుకొచ్చినా కొనుగోలు చేసే పరిస్థితి ఉండాలని వారంటున్నారు. నిర్దేశిత తేమ లేని ధాన్యం కూడా రైతు సేవా కేంద్రాల్లో కొనుగోలు చేయకపోవడంతో దళారులకు విక్రయించాల్సి వస్తోందని రైతులు అంటున్నారు. ప్రభుత్వం ధాన్యానికి మద్దతు ధర రూ.1,725 ప్రకటించగా దళారులు రూ.1,550 చెల్లించి కొనుగోలు చేస్తున్నారని రైతులు అంటున్నారు. దీనిపై అధికారులు చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై మండల వ్యవసాయాధికారి సత్యను వివరణ కోరగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నట్టు తెలిపారు. టార్గెట్ పూర్తయిందని మిల్లర్లు సమాచారం ఇస్తే వెంటనే అదనపు టార్గెట్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటి వరక మండలంలో ఆరు వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్టు తెలిపారు.

నీట్ పరీక్షకు ఏర్పాట్లు చేయండి

- డీఆర్వో వెంకట్రావు ఆదేశం

కాకినాడ సిటీ: మెడికల్ కాలేజీలలో ప్రవేశానికి మే 4వ తేదీన నీట్ పరీక్ష నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు సంబంధిత అధికారులను ఆదివారం ఆదేశించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో నేషనల్ ఎలిజిబులిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్) నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మే 4న మధ్యాహ్నం 2 గంటల వరకూ నీట్ పరీక్ష జిల్లా కేంద్రం కాకినాడలో 10 పరీక్ష కేంద్రాల్లో ఓఎంఆర్ షీట్ విధానంలో జరుగుతుందన్నారు. ఈ పరీక్షకు జిల్లాలో 2880 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని వివరించారు. ఎంపిక చేసిన 10 సెంటర్లలో పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని ఆయన కోరారు. కేంద్రాల్లో సీసీ కెమెరాలతో నిశిత పర్యవేక్షణ, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను కోరారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 ఆఫ్ బీఎన్ఎస్ఎస్ (144 అండర్ సెక్షన్ సీఆర్‌పీసీ సీఆర్‌పీసీ) అమలు చేయాలని కాకినాడ రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. పరీక్షలు జరిగే రోజున పరీక్ష కేంద్రాలకు స్పెషల్ బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు రెగ్యులర్ ఉద్యోగులను మాత్రమే ఇన్విజిలేటర్లుగా నియమించాలని, సైన్స్ బోధనా నేపథ్యం కలిగిన వారేవరినీ నియమించకూడదని తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్లూ, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో నీట్ పరీక్షను సజావుగా నిర్వహించాలని డీఆర్వో వెంకట్రావు కోరారు.


ఘనంగా గ్రామ దేవతల జాతరలు



కాండ్రకోట నూకాలమ్మ ఆలయంలో భక్తుల రద్దీ



దుర్గాడలో వేగుళ్లమ్మ తల్లి



రజత కవచ అలంకరణలో వేలుళ్లమ్మ తల్లి



చదలాడ కోర్లమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

పిఠాపురం: ఉగాదికి ముందు అమావాస్య నుంచి గ్రామ దేవతల సంబరాలు అంబరాన్నంటుతుంటాయి. సంప్రదాయాలకు ప్రతీకలుగా గ్రామ దేవతల ఉత్సవాలు అన్ని గ్రామాల్లోనూ మిన్నంటుతున్నాయి. ఒక్కో ఊరిలో ఒక్కో పేరుతో దేవతలు పూజలందుకుంటారు.

సాధారణంగా గ్రామ దేవతల ఆలయాల్లో ఎక్కువ శాతం నిత్యధూపదీపనైవేద్యాలుండవు. ఏడాదిలో ఒకసారి మాత్రమే ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. సాధారణంగా పేరెన్నికగన్న పెద్దాపురం మరిడమ్మ, కాండ్రకోట నూకాలమ్మ తదితర ఆలయాల్లో అమ్మవార్లు నిత్య పూజలందుకుంటారు. కఠికమైన నియమనిష్టలతో ఉపవాసాలు ఉండి భక్తిశ్రద్ధలతో గ్రామ దేవతలకు పూజలు చేసి, అగ్నిగుండాలు తొక్కడం వంటి కార్యక్రమాలు వైభవంగా నిర్వహిస్తారు. ఈఏడాది ఉగాది అనంతరం ప్రారంభమైన ఉత్సవాలు వచ్చే నెల వరకు నిర్వహిస్తుంటారు. కొన్ని ఆలయాల్లో అమావాస్యకు ఉత్సవాలు నిర్వహిస్తే కొన్ని ఆలయాల్లో పౌర్ణమికి ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాలను సుందరంగా అలంకరించి తీర్థం నిర్వహిస్తుంటారు. ఉత్సవాల సందర్భంగా చిరుతాడి ఊరేగింపు, గరగ నృత్యాలు ఆకట్టుకుంటాయి. వేసవిలో వచ్చే అంటురోగాలు ప్రబలకుండా రక్షించాలని కోరుతూ భక్తులు అమ్మవార్లకు పూజలు చేస్తుంటారు. సత్తెమ్మ, తలుపులమ్మ, నేకాలమ్మ, మావుళ్లమ్మ, వేగుళ్లమ్మ, మహాలక్ష్మి, ఆదిలక్ష్మి తదితర పేర్లతో గ్రామ దేవతల ఆలయాలు ఉంటాయి. కులమత భేదాలు లేకుండా గ్రామం అంతా కలిసికట్టుగా ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు.

నూకాలమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

పెద్దాపురం: కోరిన కోర్కెలు తీర్చు ఇలవేల్పుగా పేరొందిన పెద్దాపురం మండలం కాండ్రకోట నూకాలమ్మ దర్శనానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. సుమారు 45 రోజుల పాటు నిర్వహించే జాతరలో భాగంగా ఆలయ ఈఓ ఆర్.సౌజన్య, ఉత్సవ ప్రత్యేకాధికారి వడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలతో తరలివచ్చారు. పెద్దాపురం సీఐ విజయ్ శంకర్ పర్యవేక్షణలో ఎస్సై మౌనిక ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో యాత్రికులకు మజ్జిగ, పాలు పంపిణీ చేసారు.

చదలాడలో కోర్లమ్మ జాతర

పెద్దాపురం: చదలాడ గ్రామ దేవత కోర్లమ్మ జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ ఒబిలిశెట్టి అబ్బాయి, ఆలయ చైర్మన్ ఒబిలిశెట్టి శ్రీ బాలయోగి ఆధ్వర్యంలో అమ్మవారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించి గ్రామంలో ఇంటింటా నైవేద్యం సమర్పించారు. వీధుల్లో గరగ ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒబిలిశెట్టి దొరబాబు, శేరు వెంకటబాబుతో పాటు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

రంగంపేటలో అమ్మవార్ల జాతర

కొత్తపల్లి: ఉప్పాడ శివారు రంగంపేటలో బెండమ్మ, భులోకమ్మ, కాశీ అమ్మవార్ల జాతరను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపవాసం ఉన్న భక్తులు ఆచారం ప్రకారం కత్తిపై నిల్చుని అనంతరం అగ్నిగుండం తొక్కారు. ఈ ఆచారాన్ని చూసేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు.

ఆదిలక్ష్మి అమ్మవారి తీర్థం

కొత్తపల్లి: వాకతిప్ప గ్రామదేవత ఆదిలక్ష్మి అమ్మవారి తీర్థం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వాకతిప్ప, కుతుకుడుమిల్లి, కొత్తపల్లి గ్రామాల్లో చిరుతాడిని గరగ నత్యాలు, తీన్‌మార్ సంగీతంతో అమ్మవారిని ఊరేగించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో చిరుతాడిని ఉంచి పూజలు చేశారు.

వేగుళ్లమ్మకు పూజలు

పిఠాపురం: గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామ దేవత వేగులమ్మ జాతరను ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తు సోదరులు అమావాస్య, ఆదివారం కలసి రావడంతో అమ్మవారికి రజత కవచాన్ని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. జాతరను జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సీఈఓ దాట్ల వెంకట సుబ్రమణ్య వర్మ ప్రారంభించారు. గ్రామోత్సవంలో భాగంగా గరగలు, అమ్మవారి శక్తి వేషాలు, కేరళ వాయిద్యాలు, కోలాట బృందాల విన్యాసాలు, నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆలయ సేవాసమితి భక్త బృందం సభ్యులు ఉత్సవ ఏర్పాట్లు చేసారు.